బండి సత్తెన్న

# ప్రజాగేయాలు



నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

# విషయసూచిక


**నా రాగాలకు రహదారి దొరికిన తీరు : బండి సత్తెన్న............................ 9**

**ఎడతెగని తెలంగాణ జానపద సంగీత పాటల ఊట : దేవేంద్ర ........... 15**

**పల్లె పదాల పరిమళం : గోరటి వెంకన్న ............................................ 17**

**బతుకు పాటల చెలికాడు : డా॥ పసునూరి రవీందర్ ........................ 20**

**I. అభ్యుదయ గేయాలు ........................................................ 27**

జనగానం చేయరా ................................................ 28

అందరం చదవాలిరా.............................................. 29

చదువురాని బతుకు చూడు ఓ చందమామ .................... 30

చదువుకోండి చదువుకోండమ్మో................................. 32

తెలుసుకో నీ బతుకును మలుచుకో ............................. 34

రావే రావే రంగమ్మా ............................................. 35

పలకా సంకన బెట్టి ................................................ 37

బడి ఈడున పనికి వెళ్లై.......................................... 39

ఏమిటే మన బాధ ................................................ 40

నీళ్ళతోటి నీకొచ్చె రోగాలు.................................... 42

రావె రాములమ్మో ................................................ 44

లేవండోయ్ రారండోయ్ .......................................... 46

ఇంకెందుకు చూస్తారురో.......................................... 47

కళాసైన్యమై యువత కదలాలిరా................................ 48

మహిమ లేదనియంటావా ......................................... 49

మంత్రము లేదంటవ్.............................................. 50

హర హర శంభో సద్గురు దేవా .................................. 51

నిజమైన శాస్త్రాలు ................................................ 53

జనవిజ్ఞాన వేదిక ................................................ 54

ఆడపిల్లయి పుట్టి ఎన్నెలా ...................................... 55

అమ్మా నీకు మనవి జేతు........................................ 57

కష్టపడే మాతృమూర్తి.............................................. 59

చిన్న కుటుంబంలో ............................................... 61

నెలదప్పినట్టి ఇల్లాలు ............................................ 63

జోలాలి జోలాలి ........................................ 65
ఎవరేమనుకుంటారోయని ........................................ 66
కుటుంబ పరువు ........................................ 67
ఓటు నీకేస్త నాకేమిస్తవని అడిగి........................................ 69
స్వాతంత్ర్య సంగ్రామ ఘనత........................................ 70
ఏమికాలమొచ్చె నమ్మలారా........................................ 72
తెలుగు భాష మా తల్లి ........................................ 75
కాపురం చల్లగుంటదీ ........................................ 76
ఆనందమానందమాయెనే........................................ 77
పెండ్లికొచ్చిన పెద్దలార........................................ 78
కమ్మని మన సంస్కృతి ........................................ 79
భారతీ భారతీ ఉయ్యాలో ........................................ 82
పై చదువులు చదువుదామని........................................ 87
దేశంలో చదువులు ........................................ 89
చైతన్య అక్షరపు మాల........................................ 90
మొక్కనోయన్నా........................................ 91

**II. సామాజిక గేయాలు ........................................ 93**

తక్కువ కులమంటివీ ........................................ 94
నిదురెట్ల బడుతుందిరన్నా........................................ 96
దళిత కులమా ........................................ 97
నిమ్మ చక్కన కొమ్మా చక్కన ........................................ 99
అందుకో అంజలీ అంబేద్కరుడా ........................................ 100
దళిత జాతి రత్నమా ........................................ 101
యాడబుట్టిందో కులమూ – పాట........................................ 103
ఓ విశ్వవిద్యాలయమా ........................................ 105

**III. వృత్తిదారుల గేయాలు ........................................ 107**

కులవృత్తులూ జేసెటోడా........................................ 108
కల్లు గీత కార్మిక లేరా ........................................ 110
తెల్లవారు జామున్నే లేచి ........................................ 112
రంగోళ్ళా జయక్క........................................ 114
ఉన్ని పాలు ఉత్పత్తిదారులం........................................ 116
గొర్ల మేకల గసె కొమురన్న ........................................ 118
చేనేత కార్మిక........................................ 120
రారో సంఘం బిలిసిందొ ........................................ 122

ఏమయ దొర ........................................ 124
క్షౌరాలు జేసినా బతుకు .............................. 126
నా వృత్తి ధర్మం ........................................ 128
మంగళ వాయిద్య కళాకారులం .......................... 130
కులవృత్తీ నాశనమౌతుందో .............................. 132
ఫలములమ్మీ బతికేటోల్లము ............................. 134
నీటిలోనా చేపల వేట .................................... 135
మత్స్యకారులం .......................................... 136
కులవృత్తులోల్లంత కుములుతున్నారూ ...................... 138
కులవృత్తుల నృత్యరూపకం ................................ 142

IV. **కార్మిక, కర్షక గేయాలు ........................................ 145**

కూడూ గుడ్డ చాలీ చాలని ................................. 146
రాజమేలెటోల్లు మారినా ఓనాయనా ......................... 147
అమ్మా పోశమ్మ తల్లి ...................................... 149
యు.టి.ఎఫ్. జెండరా ..................................... 151
నీటి కొరకు కోటి బాదలురో ................................ 153
సంపదలు సృష్టించే శ్రమజీవి ................................ 155
సొంత వాహనాలు కొంత తగ్గితే ............................ 157
పల్లెసీమలో .............................................. 158
కూలీనాలోల్ల జాతర ....................................... 159
కమ్యూనిస్టు వీరుడా ....................................... 161
పోరాటాల గడ్డ మీద ....................................... 163
అరుణకాంతి కిరణమొకటి ................................... 165
సుత్తి కొడవలి జెండ ....................................... 167
సంబరంగ సంబరంగ ఎగురుతోంది ఎర్రజెండ ................... 169
ఎర్రజెండ గొప్పదనం ...................................... 171
అరుణ పతాకమా నీకు లాల్ సలాం ........................... 173
సుత్తెకొడవలి సుక్క నెత్తుకుందాము ........................... 174
పిడికిలెత్తి లేవాలీ ......................................... 176
పింఛను స్కీము ............................................ 177
మీది మాది అందరిదీ ...................................... 179
అమ్మా ఆర్టీసీ .............................................. 180
అధికారుల బానిస ......................................... 182
ఎన్నాండ్లన్న ఈ బాధలు .................................... 184
కష్టజీవి కార్మికన్నలేరో ...................................... 186
సి.ఐ.టి.యు. నీడ కింద .................................... 188

లెండీరా లేచి రండీరా ........................................... 189
ఏం బతుకులు డ్రైవరన్న.................................... 190
ఎనిమిది కోట్లా తెలుగుజాతికి .................................. 192
చూస్తవేంది సోదరా.............................................. 195
ఇదియేమి కొలువాయెరన్నో ..................................... 196
ఆర్టీసీలో అవతరించిన ......................................... 198
భళారే చుక్క గుర్తు సంఘము ................................... 200
ఐక్యతా నాదం సోదరా.......................................... 201
ఏందన్నో సింగరేణి కార్మిక ..................................... 202
బొగ్గు పుట్టే చోట ................................................ 204
అంగన్‌వాడి కొలువు ............................................ 205
అంగన్‌వాడి చెల్లి ................................................ 207
గ్రామ పంచాయితీ వర్కర్లమండి ................................ 209
వూరూ వాడంతా దిరిగి ....................................... 211
దేశ ప్రజలకు తిండిబెడుతున్న.................................. 213
సమ్మె హక్కు మనకు వుంది .................................. 215
పేదోళ్ళ గుండెల్లో................................................ 216
పోరాట దారుల్లో.................................................. 217
వాహనం నడిపేటి డ్రైవరన్న.................................... 218
నా బతుకు మారేది ఎన్నడో .................................... 220
అంబరాన సంబరంగ ........................................... 222
అబ్బబ్బో ఏమి ఘోరం – ఎట్ల జేతు ఎవసాయం ............ 224
ఇంటిపన్ను........................................................ 226
రైల్వే కార్మికులారా లెండి ........................................ 228
పేదల రవాణ సాధనం ......................................... 230

# జనగానం చేయరా

**పల్లవి :** జనగానం చేయారా జనులను మేల్కొల్పరా
జన చైతన్యమే నవ సమాజానికి నాందిరా ॥జన॥

**చరణం 1:** ఆదిమకాలంలొ మనిషి అవసరాల కొరకురా
అని వార్యంగా కళ ఆనాడు ఉద్భవించెరా
రాను రాను ఆ కళ రాబంధుల చేజిక్కెరా
ఆదుకునే బాధ్యత మన అందరిదని చాటరా ॥జన॥

2. కళయన్నది కలకోసం కాదని బోధించరా
ప్రజా ప్రయోజనం కొరకు కళకు పదును పెట్టరా
గరిక పాటి వెలిగించిన కళా జ్యోతి కాంతిరా
తెలుగు గడ్డ మీద ప్రతి పల్లెకు ప్రసరించగా ॥జన॥

3. ఫ్యాక్టరి యజమానులు ఈ పాలక వర్గాలురా
కష్టపడే కార్మికుల హక్కులణగ దొక్కెరా
దోపిడి నెరిగించ హష్మి వీధినాటికయ్యెరా
ఊపిరాగినా తన ఉద్దేశమాగ లేదురా ॥జన॥

4. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగము వాటిల్లెరా
ప్రజాస్వామ్య పద్ధతికది పెద్ద ప్రమాదంబురా
కలానికి పదును బెట్టి గళంతో గర్జించరా
దోపిడోల్ల గుండెలపై పాట తూట పేల్చరా – 3

# అందరం చదవాలిరా

**సాకి :** రాజ్యాలు మారినా... రాజులే మారినా
ఇంకామారలేదంటాను... అదే.. చదువురాని బతుకుంటాను
అందుకే మనమంతా... అక్షరాలు నేర్చుకుందాం

**పల్లవి :** అందరం చదవాలిరా ఆనందముగ బతకాలిరా
అందరం చదవాలిరా అది దేశప్రగతికి బాటరా

॥అందరం॥

చ-1 అక్షరంరాకుంటే అవమానం. రెండుకండ్లుండి కూడ రేచీకటె
అజ్ఞానం తొలగించే బాటచూడు. చదువుతొ జ్ఞాననేత్రం సాధించు
అప్పుడే మనమంతా.. అప్పుడే మనమంతా ఆనందంగుంటాము

॥అందరం॥

చ-2 చదువురానీ మనకుఎన్నెన్నొ - చట్టాలువున్నట్టు దెలియదుగా
జబ్బులు రోగాలు పోవాలంటే. జంతువుల బలిచేసే ఈలోకం
మంత్ర తంత్రాల మహిమ మోసాలు. డాక్టరుదవాఖాన అవసరాలు
మంచిచెడ్డ తెలియాలంటే.. మంచిచెడ్డ తెలియాలంటే మనమంత చదవాలి

॥అందరం॥

చ-3 వ్యవసాయం అభివృద్ధీ చెందాలన్న. ఎరువు మందులు మనకు తెలియాలన్న
పాతకాలపు నాటి పద్ధతులతో పతనమైపోతుంది మనపంట
చదువు నేర్చుకోని మనమంత. చక్కదిద్దాలన్న మన బతుకు
అందుకే మనమంతా... అందుకే మనమంత అక్షరాలు నేర్చుకుందాం

॥అందరం॥

# చదువురాని బతుకు చూడు  ఓ చందమామ

చదువురాని బతుకు జూడు ఓ చందమామ
చవటలయ్యి పోయినాము నా చందమామ
బర్ల గొర్ల గాసిమేము ఓ చందమామ. బతుకుబండి నీడ్చుకుంట నా చందమామ
అలిసిపోయివున్నమాని ఓ చందమామ హాయిగాను నిద్రబోయి నా చందమామ
చదువు విలువ తెలుసుకోక ఓ చందమామ చాపసుట్టి పెట్టినాము నా చందమామ

గాలికుంటు రోగమొచ్చి ఓ చందమామ గొర్రెలన్ని చావబట్టె నా చందమామ
గత్తరొచ్చి పడ్డదాని ఓ చందమామ చిత్తములొ దలుసుకోని నా చందమామ
కల్లు సార సాక బెట్టి ఓ చందమామ కడుపునిండ తినితాగి నా చందమామ
పండుగని పబ్బమాని ఓ చందమామ దండి కర్సు బెట్టినాము నా చందమామ
వరుసతోటి గొర్లమంద ఓ చందమామ ఒరుగ బట్టె నేలమీద నా చందమామ
సూది మందు గోలి యేస్తె ఓ చందమామ సుఖం దక్కి వుండేది నా చందమామ

వరిసేను తెగులు దగిలి ఓ చందమామ యెర్రగయ్యి పోతుంటె నా చందమామ
మహిమ తోటి అయ్యేనాని ఓ చందమామ మైసమ్మ ముందుమొక్కి నా చందమామ
కోర్కె తీర్చుమాని సెప్పి ఓ చందమామ కొబ్బరికాయ గొట్టినాము నా చందమామ
తెగులు తొలిగి పోయిందాని ఓ చందమామ భుగులు బాపుకున్నాము నా చందమామ
విత్తనాలు మీదబడి ఓ చందమామ మొత్తమూడ్చుకోని పాయె నా చందమామ
మందుదెచ్చి కొట్టినుంటె ఓ చందమామ పందుమన్న దక్కుతుండె నా చందమామ

పాడి ఆవుకొరకు బిడ్డ ఓ చందమామ పచ్చగడ్డి దేనుబోతె నా చందమామ
పుట్టమీద గడ్డి గోస్తే ఓ చందమామ చిట్టుమాని పాము గరిసె నా చందమామ
ఇరుగు పొరుగు వారు అంత ఓ చందమామ ఇంటి సుట్టు మూగినారు నా చందమామ
మంత్రగాడి దగ్గరికి ఓ చందమామ తీసుకెల్లుమాని సెబితె నా చందమామ
సదువుకున్న పిల్లలేమొ ఓ చందమామ సచ్చి పోతదాని సెప్పి నా చందమామ
తొందరగ దావఖాన్ల ఓ చందమామ మందులు ఇప్పించు మనిరి నా చందమామ

కొంతమంది మందు అనిరి ఓ చందమామ కొద్దిమంది మందు అనిరి నా చందమామ
తొందరలొ తోచదాయె ఓ చందమామ గందరగోళం గలిగె నా చందమామ
అక్కడిక్కడనుకుంట ఓ చందమామ ఎక్కడెల్ల లేక పోతి నా చందమామ
అందరం కూసోని ఓ చందమామ ఆలోచన జేయంగ నా చందమామ
అంతలోనె కన్నబిడ్డ ఓ చందమామ చింతలోన ముంచినాది నా చందమామ
కూటికేమొ దూరమయ్యి ఓ చందమామ కాటికేమొ జేరినాది నా చందమామ

# చదువుకోండి చదువుకోండమ్మో

**పల్లవి:-** చదువుకోండి చదువుకోండమో ఓ అక్కలార
చదువు విలువ తెలుసుకోండమో మాఅక్కలార

చ-1 అత్తమామ లడ్డమొచ్చి అదురగొట్టినాగాని
భర్త బావ లడ్డమొచ్చి బెదురగొట్టినాగాని
చిత్తమందు చదువదలచి బెదురకుండ మీరంత
కొత్తకొత్త నీతులాను కోరి తెలుసుకోంగ నేడు
కత్తిసాము బలంకన్న కలం బలం గొప్పదని ॥చదువు॥

చ-2 ఆడవాళ్ళకెందుకీ అందమైన చదువులని
చీడపురుగులాంటి వారు చిచ్చు రగిలించినారు
నీడనిచ్చె చెట్టునేమొ నరికి వేయ దలచినారు
మూఢనమ్మకాల సుడిగుండములో ముంచినారు
కీడు దొలిగె మార్గమొకటె నేడుమీరు చదువరండి ॥చదువు॥

చ-3 పిల్లలెక్కువైతె బతుకు అల్లరయ్యిపోతదంటు
చిల్లరగ కర్చుపెరిగి కొల్లగొట్టు కొంపలంటు
చల్లనైన సంసార సాగారాన్ని దాటుటకు
ఊళ్ళోవున్న యువకులంత అండనిల్చినారు మీకు
మెల్లమెల్లగాను మహిళలంత గలిసి చదువరండి ॥చదువు॥

చ-4 వరకట్న బాధలను వదులగొట్టగాను మీరు
వరుడు బెట్టె బాధలకు విరుగుడును దెలుసుకోంగ
పురుడు పొత్తిళ్ళలోన బిడ్డమంచి చెడ్డ దెలియ
కరుణ అన్న దింత లేక కాల్చి చంప జూసెటోళ్ళ
తరిమివేయు మార్గమొకటె నేడు మీరు చదువరండి ॥చదువు॥

చ-5 రేపటి పూట చేసేపనిని ఈపూట చేయాలమ్మా
ఈపూట చేసే పనిని ఇప్పుడే చేయాలమ్మ
మాపటేల బడులలోన మహిళలోకమంత కదిలి
రూపుమాపరండి నేడు జరుగుతున్న దారుణాల
దాపుగుండె చదువు నేర్చి లోకమంటె తెలుసుకోండి ॥చదువు॥

# తెలుసుకో నీ బతుకును మలుచుకో

పల్లవి : తెలుసుకో నీ బతుకును మలుచుకో
నీ జీవితాన్ని బాగుచేసే నిరంతరం విద్యను ॥తెలుసుకో॥

చ-1 మోటగొట్టిన సేతులతో మోటారు బెడుతున్నావు
బారెడు వరిసేనుకపుడు జానెడు గోల జూసినావు
జానడంత సేనుకిపుడు మూరెడంత గొలగాసె
నిరంతరం నరుని తెలివి పెరిగినట్టి ఫలితమిది ॥తెలుసుకో॥

చ-2 ఆరునెలల పంటబదులు మూడునెలల పంటదీసి
ఆకలి మంటలు కొన్ని ఆరిపోగ జూసినావు
హైబ్రీడు విత్తనంతొ అధిక దిగుబడొస్తున్నది
అను నిత్యం మానవుని ఆలోచన ఫలితమిది ॥తెలుసుకో॥

చ-3 ఎద్దులతో వ్యవసాయం కొద్దిగ జేసేటి నీవు
నైపుణ్యం పెంచుకోని నాగళ్ళను మార్చినావు
సంకర జాతి పశువుల సంతతి  వూరూర బెరిగె
చదువు పెరిగి సాధించిన పాడిపంట ఫలితమిది ॥తెలుసుకో॥

చ-4 మొక్కకు ప్రతిరోజునీరు చక్కనైన ఆహారం
మనిషి జీవితానికి ప్రతిరోజు చదువు కొత్తదనం
రోజుసాన బెట్టకుంటె పదను కత్తిత్రుప్పు బట్టు
చదువు చాలుననుకుంటె మెదడుకు మేతందనట్టు ॥తెలుసుకో॥

చ-5 మురిపెంగ చదువు నేర్చి మధ్యలోనే మానేయక
మరుగున పడిపోకుండ  మెరుగులు దిద్దాలిరన్న
నీవు జేసె పనిలోనె నీ నేర్పరి తనమెంతో
నిరంతరం చదువు తోటి నిరూపించవచ్చునోయి -3

# రావే రావే రంగమ్మా

**భర్త :** రావే రావే రంగమ్మా రాత్రి బడికెల్దాం రావే రంగమ్మా
రాత్రిబడికి బోయి మనం రాతనేర్చుకుందామూ
రాత నేర్చి తలరాతను మార్చుకుందామూ
మనచీకటి బతుకులో దీపం వెలిగిద్దామే ॥రావే॥

**భార్య :** యెందుకా సదువు ఇప్పుడు మామయ్యా
మనకు యెంత లాభమొస్తుందో చెప్పయ్యా
సదువుకున్న వాళ్లంతా సడక్ మీద తిరుగుతుండ్రు
సద్దిబువ్వ దొరికె మాట సెప్పరాదా
సదువు కుంటె మన ఆకలంత తీరుతాదా ॥మామ॥

**భర్త :** బస్తీకి మనం బోతె బాధ జూడే
ఆ బస్సుపేరు దెలియక పడెగోస జూడే
ఎక్కడబోతదీ బస్సుని యెదుటి వాల్ల నడిగితేను
ఎవరైనా మనవంక చూసినారా
మనకు ఎదురైన బాధలను తీర్చినారా ॥రావే॥

**భార్య :** అందుకనీ ఈ వయసులో చదువుకుంటె
మన ఆరాటం చూసి అంత నవ్వుతుంటె
నలుబదేండ్లు దాటినవి నలుగురినీ కన్నావు
పిల్లజెల్ల బతికె బాట చూడరాదా మన సంసారం
చక్కగాను సాగిపోవుగా ॥మామ॥

**భర్త :** వయసుతోటి సదువుకేమి అడ్డులేదే
సదువు ఏవయసు వారికైన అబ్బుతాదే
సదువుకేమొ ముదురంట సాముకేమొ లేతంటా
సామెతలూ మనకు పెద్దవాళ్ళు జెప్పిరీ
సదువుకున్నోల్లా బతుకు స్వర్గమంటు జెప్పిరీ ॥రావే॥

**భార్య :** వరిసేను కోతకొచ్చి వంగుతున్నదీ
మనకు పొలం కాడ శాన పనులు మిగిలి పోతయీ
పొద్దంతా పనిజేస్తే పొలం పనులెదీరవాయె
సదువుకోను మనకుశాన టైములేదూ
ఆసమయమున్న సదువు జెప్పె వారులేరూ ॥మామ॥

**భర్త :** పొలం పనుల వల్ల యెంత పొదుపు జేసినా
దోపిడి దొంగలు మనల దోచుకుంటరే
సదువురాని మన బతుకులు సక్కదిద్ద జూస్తున్నరు
సాక్షరతా వుద్యమము చూపెదారిలో
మనకు అక్షర దీక్ష కార్యకర్తలున్నరే ॥రావే॥

**భార్య :** నిజమె మామ నీవు జెపిన మాటలన్నీ
సదువు విలువ దెలుసుకోక శాన మోసపోతిమీ
మనిషిని మనిషిగ బతికే మార్గం జూపిస్తుందీ
సదువుకన్న సక్కనైన దారిలేదూ
ఆసదువు నేర్చుకోను మనం సాగిపోదామూ ॥మామ॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Praja+Geyalu**

* * *